# Headline: Volunteers Meet and Greet
## Publication: Chanvika Jyothi
## Date: 25-02-25

# వాలంటీర్స్ మీట్ అండ్ గ్రీట్!




**అగనంపూడి,చాన్విక జ్యోతిన్యూస్:** అగనంపూడి సెయింట్ జ్యూడ్ చైల్డ్ కేర్ సెంటర్ లో ఆదివారం సాయంత్రం వాలంటీర్స్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం నిర్వహించారు.కైండ్ నెస్ క్రూ మీట్ అండ్ గ్రీట్ లో ఆయా సంస్థల వాలంటీర్స్ పాల్గొని మాట్లాడారు.ఆసరా ఛారిటబుల్ సొసైటీ ఈసి సంజీవ కుమార్ సెయింట్ జ్యూడ్ సేవలను కొనియాడారు.క్యాన్సర్ తో పోరాడుతున్న చిన్నారులకు మన వంతుగా సహాయసహకారాలు అందించాలని కోరారు.చిన్నారులలో మనో ధైర్యం నింపుతున్న వాలంటీర్స్ ను సెయింట్ జ్యూడ్ ప్రతినిధులు సత్కరించారు.పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. చిన్నారులతో సెల్ఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.క్యాన్సర్ తో పోరాడుతున్న చిన్నారులకు భవిష్యత్తులో ఎటువంటి సహాయ సహకారాలు అందించాలన్న విషయాలను చర్చించారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ నుంచి మణిమాల,శ్రీ వినయ్ హండి,ప్రవల్లిక,పలువురు వాలంటీర్స్ సెయింట్ జ్యూడ్ ప్రతినిధులు విశా,నగేష్ తదితరులు పాల్గొన్నారు.